చేనేత వస్త్ర ప్రదర్శన



ఆల్విన్‌కాలనీ: హెచ్‌యంటి హిల్స్‌లోని హెచ్‌యంటీ కమ్యూనిటీ హాలులో హ్యాండ్లూమ్ ఇండియా కళాసిల్క్ అండ్ కాటన్ వస్త్రమేళాను ఏర్పాటు చేశారు. ఈ ఎగ్జిబిషన్‌లో కాటన్ చీరలు, చేనేత వస్త్రాలు అందుబాటులో ఉంచారు. నేతన్నలకు అండగా నిలవడానికి ఎగ్జిబిషన్లు ఉపయోగపడతాయని నిర్వాహకులు వికాస్ తెలిపారు.

రంజిత్‌రెడ్డికి మద్దతు తెలిపిన మహిళలు



మద్దతు తెలిపిన మహిళలతో కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్

ఆల్విన్‌కాలనీ: ఎల్లమ్మ బండ పరిధిలోని పీజేఆర్‌నగర్ కాలనీకి చెందిన మహిళా నాయకులు గురువారం డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతు ప్రకటించారు. చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్‌రెడ్డి విజయం కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో రాజ్యలక్ష్మి, పుట్టందేవి, వల్ల రమణ, పర్వీన్, సరిత, యోగేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరికలు



జిన్నారం: పార్టీలో చేరిన నాయకులతో నీలం మధు

జిన్నారం(పటాన్‌చెరు): కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాల సంక్షేమం సాధ్యమని ఆ పార్టీ ఎంపీ అభ్యర్థి నీలం మధు అన్నారు. జిన్నారం మండలంలోని గడ్డపోతారానికి చెందిన బీజేపీ నాయకులు శివశంకర్, చక్రపాణిలు పలువురు యువకులతో గురువారం నీలం మధు సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ కాంగ్రెస్ హయాంలో జరుగుతున్న సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై ఇతర పార్టీల నాయకులు కాంగ్రెస్‌లో చేరుతున్నారన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ జానాబాయి, నాయకులు మల్లేశం, ధర్మయ్య, నారబోయిన శ్రీనివాస్, రాములు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

పైపులైన్ పనుల పరిశీలన



పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ శ్రీనివాసరావు

ఆల్విన్‌కాలనీ: హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని అల్లాపూర్ సొసైటీ విజేత గ్రీస్ హోమ్స్‌లో చేపడుతున్న యూజీడీ పైపులైన్ నిర్మాణ పనులను కాలనీవాసులతో కలిసి హైదర్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యత విషయంలో రాజీ పడకూడదని, పనులను త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. కార్యక్రమంలో కాలనీవాసులు సంగమేశ్వరరావు, లోకేష్, అప్పిరెడ్డి, రావూరి శ్రీనివాస్, ఆనంద్, రమణ, అప్పారావు, సుందర్ తదితరులు పాల్గొన్నారు.

అకాడెమియా-పరిశ్రమల మధ్య అంతరాన్ని తగ్గించడమే లక్ష్యం

'ఎస్కీ' డైరెక్టర్ డా.రామేశ్వరరావు

రాయదుర్గం: అకాడెమియా– పరిశ్రమల మధ్య అంతరాన్ని తగ్గించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా డైరెక్టర్ డాక్టర్ జి రామేశ్వరరావు పేర్కొన్నారు. గురువారం ఎస్కీ– జి నారాయణమ్మ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్(జీఎన్‌ఐటీఎస్)మధ్య అవగాహన ఒప్పందం జరిగింది. సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉమ్మడి పరిశోధనలు, ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ కార్యక్రమాలు, పరిశ్రమ ఆధారిత నైపుణ్యం పెంపుదల కోర్సులకు ఇది వేదికగా నిలుస్తుందన్నారు. ఇంజనీరింగ్ విద్యలో విప్లవాత్మక మార్పులపై విద్యార్థులకు అవగాహన అవసరమన్నారు. కార్యక్రమంలో జీఎన్‌ఐటీఎస్ వైస్ చైర్ పర్సన్ శ్రీవిద్యారెడ్డి, అటల్ ఇంక్యుబేషన్ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ రమేష్‌రెడ్డి, ప్రిన్సిపల్ డాక్టర్ సీతా, ఇంప్రూవ్ 10 ఎక్స్‌సాల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ వ్యవస్థాపకులు రేణుకా చల్లా, విశ్వంత్ పాల్గొన్నారు.

బీజేపీ స్ట్రీట్ కార్నర్ మీటింగ్

రాయదుర్గం: పార్లమెంటు ఎన్నికలలో చేవెళ్లలో బీజేపీ గెలుపు ఖాయమని గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. గచ్చిబౌలి డివిజన్‌లోని నానక్‌రాంగూడలోని ఆంజయనేయస్వామి ఆలయం వద్ద బీజేపీ స్ట్రీట్ కార్నర్ మీటింగ్‌ను గురువారం రాత్రి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి గెలుపు తథ్యమన్నారు. చేవెళ్ల నుంచి గెలిచిన రంజిత్‌రెడ్డి చేసిన అభివృద్ధి ఏమీ లేదని, కనీసం ఒక్క రోజు కూడా ఈ ప్రాంతంలో తిరిగి ప్రజా సమస్యలు తెలుసుకోలేదన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు వసంత కుమార్, మీన్‌లాల్‌సింగ్, స్వామి గౌడ్, రవీందర్‌రెడ్డి, హన్మంతునాయక్, శ్రీకాంత్‌రెడ్డి, వరలక్ష్మి, ధన్‌రాజ్‌సింగ్, జితేందర్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పెగా యూనివర్సిటీ ప్రోగ్రామ్ కాంక్లేవ్-2024

రాయదుర్గం: రాబోయే తరాలకు సాధికారత కల్పించడమే లక్ష్యమని పెగా సిస్టమ్స్ ఇండియా ప్లాట్‌ఫారమ్ ఇంజనీరింగ్ వైస్ ప్రెసిడెంట్, సైట్ మేనేజింగ్ డైరెక్టర్ దీపక్ విశ్వేశ్వరయ్య పేర్కొన్నారు. పెగా యూనివర్శిటీ ప్రోగ్రామ్ కాంక్లేవ్-2024 కార్యక్రమాన్ని గచ్చిబౌలిలోని టాలెంట్‌స్ప్రింట్ కార్యాలయంలో గురువారం నిర్వహించారు.పెగా సిస్టమ్స్, టాలెంట్ స్ప్రింట్‌తో కలిసి ఆధునిక బూట్ క్యాంప్‌లు, అత్యాధునిక అభ్యాస కార్యక్రమాలు నిర్వహిస్తుంది. పెగా యూనివర్శిటీ ప్రోగ్రామ్ 2023-24 కోహోర్ట్ నుంచి 20 మంది అత్యుత్తమ విద్యార్థులు, జెన్‌ఏఐ బ్లూప్రింట్ పోటీ విజేతలను సత్కరించారు. అనంతరం టాలెంట్‌స్ప్రింట్ వ్యవస్థాపక సీఈఓ, ఎండీ డాక్టర్ శంతనూ పాల్ మాట్లాడుతూ భవిష్యత్తులో వచ్చే సాంకేతిక సవాళ్లను ఎదుర్కొగలిగే నైపుణ్యం కలిగిన శ్రామిక శక్తిని పెంపొందించడంపై దృష్టి పెట్టామన్నారు. ఇరు సంస్థలకు చెందిన 250 మంది పాల్గొన్నారు.

పేరుకే 'మినరల్'

చెరువుల వద్ద వాటర్ ప్లాంట్‌లు

- కనీస ప్రమాణాలు పాటించని నిర్వాహకులు
- ఐఎస్‌ఐ మార్క్, లైసెన్స్ లేకుండా నిర్వహణ
- అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజల వినతి



మియాపూర్‌లో మినరల్ నీటి కేంద్రం

మియాపూర్ : ఎండలు మండిపోతుండడంతో తాగునీటికి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఇదే అదునుగా ప్యూరిఫై వాటర్ పేరిట కొందరు అక్రమంగా నీటి వ్యాపారం చేస్తున్నారు. పలు వాటర్ ప్లాంట్ నిర్వాహకులు ఫిల్టర్ వాటర్ పేరుతో ప్రజలను నిలువుగా దోచేస్తున్నారు. కనీసం నీటిని శుద్ధి చేయకుండా సరఫరా చేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. పలు కాలనీల్లో మినరల్ వాటర్ పేరుతో కొందరు కనీస ప్రమాణాలు పాటించకుండా బాటిళ్లలో సాధారణ నీటిని నింపుతున్నారు. మియాపూర్ పరిధిలో సుమారు 12 ప్లాంట్లు ఉన్నాయి. ఈ ప్లాంట్లకు ఐసీఎంఆర్ మార్క్ లేకుండానే నీటి వ్యాపారం చేస్తున్నా సంబంధిత అధికారులు ఇప్పటి వరకు తనిఖీ చేసిన దాఖలాలు లేవు. కొన్ని కాలనీలలో ఇళ్లలోనే వాటర్‌ప్లాంట్లు ఏర్పాటు చేసుకుని నీటి వ్యాపారం చేస్తున్నారు. అధికారుల కనుసన్నల్లోనే ఈ వ్యాపారాలు జరుగుతున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు.

- మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలంటే ఐపిఐ ధ్రువీకరణ పొందాలి. ఇవేమీ లేకుండా కనీస ప్రమాణాలు పాటించకుండా నిర్వహిస్తున్న వాటర్ ప్లాంట్‌లపై అధికారులు పట్టనట్లు వ్యవహరిస్తున్నారని విమర్శలు వెలువడుతున్నాయి.
- ఈ నీటి కేంద్రాలను ఎక్కువగా చెరువు చుట్టుపక్కల ప్రాంతాల్లో బోర్లు వేసి అక్కడే మినరల్ వాటర్‌ప్లాంట్ ఏర్పాటు చేసి నీటిని సరఫరా చేస్తున్నారు.
- ఒక్కొక్క బాటిల్‌కు రూ.25 నుండి రూ.35 వరకు సొమ్ము చేసుకుంటున్నారు.
- కాగా మియాపూర్ ప్రాంతాలలో ఏర్పాటు చేసిన ప్లాంట్‌లకు ఎలాంటి అనుమతులు లేవని పలువురు అంటున్నారు
- నీటిలో మినరల్స్ కలపకుండా, నీటి స్వచ్ఛతను లెక్కించే పరికరాలు లేకుండా బోర్లు వేసి మామూలుగా ఫిల్టర్ చేసి డబ్బాలలో నింపి, అలాగే ట్యాంకర్ల ద్వారా సరఫరా చేస్తున్నారు.
- వాటర్ ప్లాంట్‌లలో వాడే పరికరాలు నాణ్యత లేకపోవడంతో బాటు సరఫరా చేసే వాటర్ బాటిళ్లను సరిగా శుభ్రపరచకపోవడంతో బాటిళ్లలో పాచి కనపడుతోందని ప్రజలు వాపోతున్నారు.
- ఈ వాటర్ ప్లాంట్లను అధికారులు పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

నిబంధనలు ఇవి...

- నీటి కేంద్రం ఏర్పాటుకు అధికారుల అనుమతి ఉండాలి. ప్రతి సంవత్సరం తప్పని సరిగా రెన్యూవల్ చేసుకోవాలి. ప్లాంట్‌లో విశాలమైన హాల్, వెలుతురు, గాలి ఉండాలి.సీల్స్, హెచ్‌డీపీ పైపులైన్‌లు ఉండాలి. ఐఎస్‌ఐ మార్క్ కలిగిన ఫిల్టర్ యంత్రాలు వాడాలి. నీటి ట్యాంకులు ఇతర సామాగ్రి నాణ్యమైనవి వాడాలి. ఎప్పటికప్పుడు నీటి నిల్వ ట్యాంకర్లు ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలి. జీహెచ్‌ఎంసీ నుండి ట్రేడ్ లైసెన్స్ పొందాల్సి ఉంటుంది.
- తాగునీటి ప్లాంట్లను పరిశీలించి నిబంధనలు పాటించని, లైసెన్స్ లేని ప్లాంట్‌లపై చర్యలు తీసుకుంటామని సంబంధిత అధికారులు తెలిపారు.



క్రిమినల్ చట్టాలపై అవగాహన



కాలనీల్లో చట్టాలపై అవగాహన కల్పిస్తున్న విద్యార్థులు

రాయదుర్గం: చట్టాలు, న్యాయం వంటి అంశాలపై చట్టపరమైన అవగాహనా ప్రచారానికి మౌలానా ఆజాద్ జాతీయ ఉర్దూ విశ్వవిద్యాలయం గురువారం శ్రీకారం చుట్టింది. 'మనూ'లోని లా స్కూల్ ఆధ్వర్యంలో భారతీయ న్యాయ సంహిత-2023, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత-2023, భారతీయ సాక్ష్యా అధినియం-2023 అనే మూడు కొత్త క్రిమినల్ చట్టాలపై విద్యార్థులు అవగాహన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. గచ్చిబౌలిలోని 'మనూ' యూనివర్శిటీ క్యాంపస్‌లో నిర్వహించిన ప్రచారంలో యూనివర్శిటీ వైస్‌చాన్స్‌లర్ ప్రొఫెసర్ నయ్యద్ ఐనుల్ హసన్, ఇతర సీనియర్ ఫ్యాకల్టీలు, అధికారులు పాల్గొన్నారు. 'మనూ' లా స్కూల్ డీన్, డాక్టర్ తబ్రేజ్ అహ్మద్, ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డాక్టర్ సుధాంశుచంద్ర కూడా ఈ అవగాహనా కార్యక్రమంలో పాల్గొన్నారు. పెద్ద బ్యానర్‌తో విద్యార్థులు యూనివర్శిటీ పరిసరాల్లోని టెలికాం నగర్ ఏరియా, గచ్చిబౌలి వంటి ప్రాంతాలలో అవగాహన కల్పించారు.

'సండే ఈవినింగ్ టాక్'

రాయదుర్గం: బ్రహ్మకుమారీస్ సంస్థ ఆధ్వర్యంలో గచ్చిబౌలిలోని శాంతిసరోవర్‌లో ఆదివారం 'సండే ఈవినింగ్ టాక్' కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. సాయంత్రం 6.30 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు 'పేరెంట్ చైల్డ్ రిలేషన్' అంశంపై కేవలం తల్లిదండ్రులకు మాత్రమే ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మకుమారీస్ సంస్థ మెడిటేషన్ గైడ్, సైకాలజిస్ట్, కౌన్సిలర్ బికె సుమలత ప్రత్యేక ఉపన్యాసం చేస్తారు. మరిన్ని వివరాలకు ఫోన్ నెంబర్ 040 23001234లో సంప్రదించాలని నిర్వాహకులు తెలిపారు.

పార్కులో అగ్ని ప్రమాదం



రామచంద్రాపురం(పటాన్‌చెరు) : బీహెచ్‌ఈఎల్ టౌన్‌షిప్‌లోని సుందరవనం పార్కులో గురువారం మధ్యాహ్నం అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ఈ పార్కులో సుమారు 30 ఏళ్ళ వయస్సు గల వెదురుచెట్లు ఉన్నాయి. గురువారం ఒకసారిగా మంటలు వ్యాపించడంతో పెద్ద శబ్దంతో చెట్లు కాలిపోయాయి. దీంతో కాలనీవాసులు భయపడ్డారు.. భెల్ సీఐఎస్ఎఫ్ అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో వారు వచ్చి మంటలను అదుపు చేశారు. అగ్నిప్రమాదానికి గల కారణాలపై భెల్ యాజమాన్యం ఆరా తీస్తుంది.

ఎన్నికల విధులను సమర్థవంతంగా నిర్వహించాలి

ఏఆర్‌ఓ స్నేహ శబరిష్



కంట్రోల్ ప్యానెల్ యూనిట్‌ను పరిశీలిస్తున్న శేరిలింగంపల్లి ఏఆర్‌ఓ స్నేహ

గచ్చిబౌలి: ఎన్నికల విధులను ప్రతి ఉద్యోగి సమర్థవంతంగా నిర్వహించాలని ఐఆర్‌ఓ, వెస్ట్ జోనల్ కమిషనర్ స్నేహ శబరీష్ సూచించారు. గురువారం రిషీ కాలేజీలో నిర్వహించిన ప్రిసైడింగ్ ఆఫీసర్లు, సిబ్బంది శిక్షణ కార్యక్రమాన్ని ఆమె సందర్శించారు. చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని శేరిలింగంపల్లి అసెంబ్లీ నియోజకవర్గం పోలింగ్ సజావుగా సాగే విధంగా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. పోలింగ్ స్టేషన్లలో వసతులతో పాటు ఈవీఎంలు, కంట్రోల్‌ప్యానల్ యూనిట్‌లపై అవగాహన కల్పించారు. ప్రిసైడింగ్ ఆఫీసర్లు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్లు, మొత్తం 2096 మంది పాల్గొన్నారు.

శేరిలింగంపల్లి సర్కిల్ కార్యాలయంలో

శేరిలింగంపల్లి: శేరిలింగంపల్లి సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్‌ను ఏఆర్‌ఓ, జోనల్ కమిషనర్ స్నేహ శబరీష్ గురువారం పరిశీలించారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగులు శుక్రవారం నుంచి ఓటు హక్కు వినియోగించుకునేందుకు వీలుగా ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్లు రజనీకాంత్‌రెడ్డి, వంశీకృష్ణ, ఏఎంసీ ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బాలల వేసవి శిబిరం

పటాన్‌చెరు టౌన్: గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలోని హాస్పిటాలిటీ విభాగం 6 నుంచి 12 సంవత్సరాల వయస్సు గల పిల్లల కోసం వేసవి శిబిరాన్ని రూపొందించింది. వేసవి సెలవుల్లో పని చేసే గీతం ఉద్యోగులకు మద్దతుగా ఏర్పాటు చేస్తున్నారు. ఈ శిబిరంలో క్రీడలు, కళలు, చేతిపనులు, సంగీతం, నృత్యం, పుస్తక పఠనం,చలనచిత్ర ప్రదర్శనతో సహా అనేక రకాల ఇండోర్, అవుట్‌డోర్ కార్యకలాపాలను నిర్వహించనున్నారు.

దీప్తిశ్రీనగర్‌లో బీజేపీ నాయకుల ప్రచారం



మియాపూర్ : చేవెళ్ల పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డికి మద్దతుగా గురువారం పార్టీ నాయకులు విస్తృత ప్రచారం చేశారు. చందానగర్ డివిజన్ పరిధిలోని దీప్తిశ్రీనగర్ కాలనీలో నాయకులు, కార్యకర్తలు కాలనీలో ఇంటింటికి తిరుగుతూ కేంద్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి,సంక్షేమ పథకాలను వివరిస్తూ కరపత్రాలను అందజేసి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు అశోక్ వర్మ, సుధాకర్ యాదవ్, రమణకుమారి, చంద్రమౌళి, భాస్కర్, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

చేవెళ్లలో గులాబీ జెండా ఎగురవేస్తాం

ఎమ్మెల్యే ఆరికెపూడి గాంధీ

హఫీజ్‌పేట్: రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించి గులాబీ జెండా ఎగురవేస్తామని ఎమ్మెల్యే ఆరికెపూడి గాంధీ పేర్కొన్నారు. గురువారం హఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలో సాయి నగర్ కాలనీ, యూత్ కాలనీలలో ఆయన ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతి ఒక్కరు కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, వార్డు మెంబర్లు, ఏరియా కమిటీ మెంబర్లు, బస్తీ కమిటీ మెంబర్లు, ఉద్యమకారులు పాల్గొన్నారు.

గోపీనగర్, నెహ్రూనగర్‌లలో..

శేరిలింగంపల్లి: శేరిలింగంపల్లి డివిజన్ గోపీనగర్, నెహ్రూనగర్, బాపూనగర్‌లలో శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్ ఇంటింటి ప్రచారం చేశారు. బీఆర్ఎస్ చేసిన అభివృద్ధిని చూసి జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌కు అత్యధిక మెజార్టీ అందించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ వీరేశం గౌడ్, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు రాజుయాదవ్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రతిభ చూపిన విద్యార్థులకు సన్మానం



విద్యార్థులను సన్మానించిన ఎమ్మెల్యే ఆరికెపూడి గాంధీ

హఫీజ్‌పేట్ : ఇటీవల 10వ తరగతి పరీక్షల్లో హఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలోని మదీనాగూడ త్రివేణి హైస్కూల్‌లో వంద శాతం ఉత్తీర్ణత సాధించిన విద్యార్థినీ, విద్యార్థులను గురువారం ఎమ్మెల్యే ఆరికెపూడి గాంధీ ఆయన నివాసంలో శాలువాతో సత్కరించి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత చదువులు చదవాలని, ప్రతి ఒక్కరు ఒక లక్ష్యం ఎంచుకొని ఆ దిశగా అడుగులు వేయాలన్నారు. కార్యక్రమంలో సీఆర్‌ఓ సాయి నర్సింహారావు, ప్రిన్సిపల్ లక్ష్మీ ప్రసన్న, హాస్టల్ ప్రిన్సిపల్ జగదీశ్వరరావు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

బీజేపీకి 400 సీట్లు రావడం ఖాయం

చేవెళ్ల లోక్‌సభ అభ్యర్థి కొండ విశ్వేశ్వర్‌రెడ్డి



నల్లగండ్ల కూరగాయల మార్కెట్‌లో ప్రచారం చేస్తున్న కొండా విశ్వేశ్వర్‌రెడ్డి



తారానగర్‌లోని బీజేపీ ఆఫీస్‌లో .. మాట్లాడుతున్న కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

శేరిలింగంపల్లి: ఈ ఎన్నికల్లో బీజేపీకి 400 సీట్లు రావడం ఖాయం అని బీజేపీ చేవెళ్ల లోక్‌సభ అభ్యర్థి కొండ విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. గురువారం శేరిలింగంపల్లి నియోజకవర్గంలో విశ్వేశ్వర్‌రెడ్డి విస్తృత ప్రచారం చేశారు. భెల్ ఎంఐజీ కాలనీ పార్కు, హుడా ట్రేడ్ సెంటర్ కాలనీ పార్కులలో ఉదయం వాకర్స్‌ని, నల్లగండ్ల కూరగాయల మార్కెట్‌లో వ్యాపారులు, రైతులను కలిసి బీజేపీకి ఓటు వేయాలని అభ్యర్థించారు. అదే విధంగాలక్ష్మీవిహార్ ఫేజ్-2 కాలనీలో కాలనీవాసులు, ఉద్యోగులతో, తారానగర్‌లోని పార్టీ కార్యాలయంలో మార్వాడి సమాజ్ ప్రతినిధులతో సమావేశం అయి అత్యధిక మెజార్టీ అందించాలని కోరారు.

బీజేపీపై దుష్ప్రచారం చేస్తున్నారు..

కార్పొరేటర్ సంస్థలను గుజరాత్‌కు మళ్లిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ దుష్ప్రచారం చేస్తోందని కొండ విశ్వేశ్వర్‌రెడ్డి తెలిపారు. లక్ష్మీవిహార్ ఫేజ్-2 కాలనీవాసులతో నిర్వహించిన సమావేశంలో కాలనీవాసులు అడిగిన ప్రశ్నలకు ఆయన పై విధంగా స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయా సంస్థలకు అనువైన వాతావరణ పరిస్థితులు, మౌళిక వసతులు, ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు కల్పించే మౌళిక వసతులపైనే ఆధారపడి ఉంటుందన్నారు. అలా కాకుండ ఏదైన సంస్థను మళ్ళించే పరిస్థితి ఉండదని, ఈ విషయంలో కాంగ్రెస్ దుష్ప్రచారాలను నమ్మవద్దని వారికి సూచించారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు రవీంద్ర ప్రసాద్ దూబే, బీజేపీ నాయకులు మహిపాల్‌రెడ్డి, ఎల్లేష్, సందీప్‌రెడ్డి, రాజుశెట్టి తదితరులు పాల్గొన్నారు.

దేశంలో మోడీ వేవ్ కొనసాగుతోంది..

తారానగర్‌లోని బీజేపీ కార్యాలయంలో మార్వాడి సమితి ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో విశ్వేశ్వర్‌రెడ్డి మాజీ ఎంపీ నారాయణ్‌లాల్ పంచారీయాతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా విశ్వేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ మార్వాడి సమాజ్ ప్రతినిధులు వచ్చే ఎన్నికల్లో మోడీ 400 లక్ష్యానికి చేరుకునే కార్యక్రమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీజేపీ శేరిలింగంపల్లి పరిశీలకురాలు అనితారెడ్డి, మాజీ కౌన్సిలర్ కృష్ణారెడ్డి, మాజీ కార్పొరేటర్ బొబ్బ నవతారెడ్డి, బీజేపీ నాయకులు పోరెడ్డి బుచ్చిరెడ్డి, కమల్‌కిషోర్, రాంరెడ్డి, మారం వెంకట్, సందీప్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'జిజ్ఞాస'లో ప్రభుత్వ డిగ్రీ కాలేజీ విద్యార్థుల ప్రతిభ



రూ.30 వేల నగదు బహుమతిని అందుకున్న విద్యార్థులు

పటాన్‌చెరు టౌన్: రాష్ట్రస్థాయి జిజ్ఞాస స్టడీ ప్రాజెక్టు ఆంగ్ల విభాగంలో పటాన్‌చెరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు ప్రథమ బహుమతి సాధించారు. పాఠశాల విద్యాశాఖ కమిషనర్ బుర్ర వెంకటేశం చేతుల మీదుగా గురువారం రూ.30 వేల నగదు బహుమతిని హైదరాబాద్‌లో అందుకున్నారు. ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం, కళాశాల విద్యాశాఖ నిర్వహించే స్టడీ ప్రాజెక్టులలో రాష్ట్ర స్థాయి పోటీలలో తమ కళాశాల విద్యార్థులు ప్రథమ బహుమతి పొందటం సంతోషంగా ఉందని తెలిపారు. ఆంగ్ల అధ్యాపకులు డీఎస్ఎస్ఆర్ కృష్ణ పర్యవేక్షణలో 'గ్లోసోఫోబియా 2.0' అనే అంశం పై హీన, కిశోరి, మేఘన, నేహ, సానియా విద్యార్థులు ఈ ప్రాజెక్టును రూపొందించారని తెలిపారు.రాష్ట్ర వ్యాప్తంగా వంద కు పైగా కళాశాలల విద్యార్థులు పాల్గొనగా పటాన్‌చెరు విద్యార్థులు ప్రథమ బహుమతి సాధించటం గర్వకారణం అని ఆయన ప్రశంసించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ కరపత్రాలు పంపిణీ



ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న కార్పొరేటర్ నార్నే శ్రీనివాసరావు తదితరులు

ఆల్విన్‌కాలనీ: హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని హెచ్‌యంటీహిల్స్‌లో గురువారం చేవెళ్ల పార్లమెంట్ బీఆర్‌యస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌కు ఓటు వేయాలంటూ జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ కాసాని శ్వేత సుధాకర్, నిజాంపేట్ 19వ వార్డు కార్పొరేటర్ సుధాకర్, మాజీ ఎంపీపీ వెంకటేష్ ముదిరాజ్‌తో కలిసి హైదర్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నే శ్రీనివాసరావు ప్రచారం చేశారు. ఇంటింటికీ పార్టీ కరపత్రాలు పంపిణీ చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 150 రోజులు దాటినా హామీలను పూర్తి స్థాయిలో అమలు చేయటం లేదని ఆరోపించారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాసాని జ్ఞానేశ్వర్‌ను అఖండ మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు. కార్యక్రమంలో బీఆర్‌యస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఖాళీలు భర్తీ అయ్యేనా.?

రాయదుర్గం ప్రభుత్వ జూనియర్ 'కళాశాలలో కంప్యూటర్ సైన్స్, ఎకనామిక్స్, జువాలజీ, తెలుగు, మ్యాథ్స్ లెక్చరర్ల పోస్టులు ఖాళీ



రాయదుర్గం ప్రభుత్వ జూనియర్ కాలేజీ

రాయదుర్గం: గచ్చిబౌలి డివిజన్ మధురానగర్‌లోని రాయదుర్గం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పలు లెక్చరర్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. మరో నెల రోజుల్లో 2024-25 విద్యా సంవత్సరం ప్రారంభంకానుంది. కాగా ఈ ఏడాది ఫస్ట్ ఇయర్‌లో 35 శాతం, సెకండ్ ఇయర్‌లో 55 శాతం ఫలితాలు వచ్చాయి. ఈ నేపథ్యంలో మెరుగైన విద్యా బోధనకు తక్షణం నియామకాలపై దృష్టి సారించాలని విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు.

- మధురానగర్‌లోని రాయదుర్గం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సెకండ్ ఇయర్‌లో 450 మంది విద్యార్థులున్నారు.
- గత ఏడాది 508 మంది దరఖాస్తు చేసుకున్నా అందులో 68 మంది చేరలేదు.
- ఈ ఏడాది విద్యార్థులు భారీగానే చేరే అవకాశం ఉంది.
- ఈ నేపథ్యంలో ఖాళీగా ఉన్న గణితం, తెలుగు, జువాలజీ, కంప్యూటర్‌సైన్స్, ఎకనామిక్స్, తెలుగు లెక్చరర్ల పోస్టులు భర్తీ చేయాల్సి ఉంది
- గత ఏడాది గెస్ట్ ఫ్యాకల్టీకి అనుమతి ఇవ్వడంతో సిలబస్ పూర్తి చేశారు. అయితే ఈ ఏడాది ఇంటర్‌లో ఫలితాలు అంతంత మాత్రంగా వచ్చాయి.
- మెరుగైన విద్యా బోధనకు వెంటనే సిబ్బందిని నియమించాలని డిమాండ్ వస్తోంది. కాగా కళాశాలలో గతంలో బోధనేతర సిబ్బంది భర్తీకి ప్రభుత్వం చర్యలు తీసుకుంది. అలాగే బోధనా సిబ్బందిని నియమించాలని విద్యార్థులు, అధ్యాపకులు కోరుతున్నారు.